తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
గురువారం
17 అక్టోబర్ 2024

వార్త మెయిన్‌లో..

# ఏడుగురు జలసమాధి....

**అతివేగంతో అదుపుతప్పి కల్వర్టు ఢీ కొట్టిన కారు**
**ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి**
**ప్రమాద స్థలిని పరిశీలించిన మెదక్ జిల్లా ఎస్పీ రెడ్డి**





## విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి

రెండు రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా
ప్రజల సంక్షేమమే ముఖ్యం
ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంలో ఇబ్బందులు తలెత్తద్దు..
అభివృద్ధికి వెనుకాడేది లేదు
రాష్ట్రవైద్యాఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

వార్త మెయిన్ పేజీలో..

## ముదిరాజులను ఆర్థిక, రాజకీయంగా ఆదుకుంటాం

**మత్స్య సహకార సంఘం నూతన భవనంను ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):**
నాగర్‌కర్నూల్ మండలం పెద్ద ముద్దనూరు గ్రామంలో గ్రామ మత్స్య సహకార సంఘంనూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం పెద్ద ముద్దునూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజులను ప్రభుత్వ తరపున రాజకీయంగా, ఆర్థికంగా బలపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా వుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు, రాయితీలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా, నాణ్యమైన చేప పిల్లల సీడ్ ను పంపిణీ చేసే విధంగా అధికారులు పని చేయాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ చైర్మన్ వాకిటి ఆంజనేయులు,నాగర్ కర్నూల్



వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంగనమోని కురుమయ్య, బిజినపల్లి మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య,పెద్దూరు మాజీ ఎంపిటీసి మొగుతాల లింగమయ్య ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి మహేష్, నాయకులు చాపల స్వామి, శివకుమార్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 16 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన పెంటపర్తి సౌమ్య (22) క్రిమిసంహార మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామానికి చెందిన ముక్కెర మంజుల-రాంరెడ్డి దంపతుల కుమార్తె సౌమ్యను సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పెంటపర్తి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రవణ్ కు ఇచ్చి గత నాలుగు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. ఇటీవల పండుగ ముందు మృతురాలి తండ్రి రాంరెడ్డి అల్లుడు శ్రవణ్



కు ఫోన్ చేసి నా కూతురిని మా ఇంటికి పంపించకు మా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురును అల్లుడు పండుగకు పంపించకపోవడంతో మనస్థాపానికి గురై మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు సిద్దిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందారు. మృతురాలి తల్లి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామ నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు చేర్యాల ఎస్సై నీరేష్ తెలిపారు. మృతురాలికి భర్త, కుమార్తె ఉన్నారు.




# నగర పరిశుభ్రతకు నడుం బిగిద్దాం

## జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి నిర్వహించిన 'పరిశుభ్ర హైదరాబాద్ – వారసత్వ వ్యర్థాలు తొలగింపు' పేరుతో 21 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమం 16 అక్టోబర్ 2024 నుండి 8 నవంబర్ 2024 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని వారసత్వ స్థలాల వద్ద సేకరించిన వ్యర్థాలను పూర్తిగా తొలగించి, అవి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా ప్రత్యేక జట్లు ఏర్పాటు చేసి, నగరంలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీలు మరియు ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత మాట్లాడుతూ, "ఈ కార్యాచరణ, నగర పరిశుభ్రతను పెంపొందించడం మాత్రమే కాకుండా, వారసత్వ స్థలాల సంరక్షణకు కూడా ఎంతో దోహదపడుతుంది. అందరి సహకారం అవసరం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, శానిటేషన్ విభాగా అధికారులు, తార్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పీసీసీ చీఫ్‌ను కలిసిన 'మోతె' దంపతులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

# ఆలయాన్ని సందర్శించిన అదనపు ఎస్పీ సంజీవరావు



**సదాశివపేట అక్టోబర్ 16(జనం సాక్షి) :** పట్టణంలోని ప్రభు మందీర్ వద్ద హనుమాన్ దేవాలయంలో వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన స్థలాన్ని అడిషనల్ ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ సత్తయ్య పర్యిలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఆలయంలో జరిగిన సంఘటనకు సంబంధించి క్లూస్ టీం పరిశీలించిన అనంతరం విగ్రహం ధ్వంసం చేసినవ్యక్తులను పట్టుకుంటామని తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**తూప్రాన్, సెప్టెంబర్ 16( జనం సాక్షి):** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తూప్రాన్ తొలి మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ కౌన్సిలర్లు దుర్గా రెడ్డి , సత్య లింగం తలారి మల్లేష్ , బొంది వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల కృషి వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

## మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి

**చిన్నంబావి అక్టోబర్ 16 (జనంసాక్షి) :** చిన్నంబావి మండలం పెద్దమారు గ్రామంలో అక్టోబర్ 27న జరిగే మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్లను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేట్టి ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేట్టి మాట్లాడుతూ మాలల వల్లనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇందిరాగాంధీ కాలం నుంచి నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరకు మాలలు కాంగ్రెస్ కి అండగా ఉన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేయడం, అమలు చేయడం కోసం మంత్రి వర్గ ఉప సంఘము వేయడం వలన మాలల విశ్వాసని కోల్పోయారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలల బలం ఏంటో తెలుస్తుంది అని ధ్వజమెత్తారు. వెంటనే మంత్రి వర్గ ఉపసంఘం రద్దు చేసి జ్యూడిషియల్ కమిషన్ వేసి క్షేత్ర స్థాయిలో 6 నెలలు పర్యటించి ఎస్సీ కులాల ఆర్థిక రాజకీయ సామాజిక పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసి ఎస్సీ కులాల అభివృద్ధికి తోడ్పడే నివేదిక ఇవ్వాలని సూచించారు. విభజన కంటే ముందు 2011 జనాభా లెక్కలను కాకుండా 2024



జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రభుత్వ సంక్షేమ పథకాలను దళిత బంధు, మూడెకరాల భూమి వంటి పథకాలు ఎస్సీ ఉప కులాల లో ఎవరికి ఎక్కువ లబ్ధి జరిగింది అనే కోణంలో విశ్లేషణ చేయాలి. వెనుకబడిన వర్గాలలో 15% రిజర్వేషను ఎస్సీ జనాభా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి కానీ పంచడం ఏంటని ప్రశ్నించారు? ఎస్సీ వర్గీకరణ అనుకూల అసెంబ్లీ తీర్మానం వెనక్కి తీసుకొని రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే అసెంబ్లీ ముట్టడి చేయడానికైనా వెనకడమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీవారి, గడ్డం శ్రీనివాసులు, గడ్డం నరహరి, గడ్డం మద్దిలేట్టి, దాసరి వెంకటస్వామి, దాసరి బాలరాజు, గడ్డం శివుడు, గడ్డం తిరుపతయ్య, దాసరి విష్ణు వర్ధన్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఉపాధ్యాయుల కు నియామక పత్రం అందజేసిన మండల విద్యాధికారి నరసింహ

**వీపనగండ్ల, అక్టోబర్ 17 (జనంసాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు పరిధిలోని వివిధ పాఠశాలలో బుధవారం పదిమంది ప్రైమరీ ప్రాథమిక ఉపాధ్యాయులు మండల విద్యాధికారి నరసింహ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుని వివిధ పాఠశాలలో బాధ్యతలు తీసుకున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా హిందీ ఇద్దరూ, తెలుగు ఒకరు, లాంగ్వేజ్ పండిట్ ఒకరు, వ్యాయామ ఉపాధ్యాయులుగా ఒకరు ఉపాధ్యాయులుగా కొత్తగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ఇటీవల వెలువడిన 2024 ఉపాధ్యాయ నియామక పోటీ పరీక్షలలో తమ ప్రతిభ చూపించి ఉపాధ్యాయులుగా నియమింపబడిన వారికి అభినందనలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవం పెంచే విధంగా ఉండాలని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా బోధన కొనసాగించాలని సలహా ఇచ్చారు. పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి లు దయ్యపు వెంకటేష్, నాగరాజు, ఐ.ఈ.ఆర్.పి రాములు, ఆపరేటర్ వెంకటేష్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా నిర్వహించాలి

## బిఆర్ఎస్ నాయకులు ఎంపీడీవోకు వినతి



**సదాశివపేట అక్టోబర్ 16(జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో గవర్నమెంట్ జీవో ప్రకారమే గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా అన్ని వర్గాలను కలుపుకొని లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా చర్యలు తీసుకోవాలని బుధవారం సదాశివపేట కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి కి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దగోళ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాములు, నాయకులు సుధాకర్, దశరథ్, అశోక్, నరేష్ గౌడ్, పాండు నాయక్, విట్టల్ రెడ్డి, సురేందర్ రెడ్డి ,చోటు మియా తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధమైన నీరందించే వాటర్‌మెన్లు గొప్ప



**తాడూర్ అక్టోబర్ 16 (జనంసాక్షి ) :** ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్ అన్నట్లు రోగం వచ్చిన తర్వాత మందులు వాడించి నయం చేసే డాక్టర్ల కన్నా రోగం రాకుండా మంచినీరు నిర్వహణ ద్వారా గ్రామస్తులకు శుద్ధమైన మంచినీరును అందిస్తున్న గ్రామంలోని వాటర్ మెన్స్ గొప్ప అని ఎంపీ ఓ బ్రహ్మచారి అన్నారు మిషన్ భగీరథ త్రాగునీరు నిర్వహణపై గ్రామపంచాయతీ వాటర్ మెన్స్ కి నాలుగు రోజుల శిక్షణా శిబిరం తాడూరు మండల హెడ్ క్వార్టర్ లోని రైతు వేదికలో ప్రారంభించారు. నీటి ద్వారా వచ్చు వ్యాధులను తొలి దశలోనే అరికట్టి మంచినీరును అందించడంలో గ్రామంలోని పంపు డ్రైవర్లు మంచినీరు వదిలే గ్రామపంచాయతీ మంచినీటి సహాయకులు గణనీయమైన పాత్ర వహించాలని అన్నారు. దీనిలో మంచినీరు నిర్వహణ ట్యాంక్స్ శుభ్రపరచడం క్లోరినేషన్ చేయడం హ్యాండ్ బోస్ నిర్వహణ మరియు లీకేజీలు ఏ విధంగా బాగు చేయడం సింగిల్ ఫేస్ త్రి ఫేస్ 7.5 హెచ్పి 10 హెచ్పి మోటర్లు నిర్వహణ ఏ విధంగా ఉండాలి అనే అంశములపై గ్రామంలో నియమించబడిన మంచినీటి సహాయకులకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్ టి వో టి లు రమేష్ కెమిస్ట్రీ వాహెద్ మైక్రో బయాలజిస్ట్ లు ట్రైనింగ్ ఇవ్వనున్నారు కాగా కార్యక్రమంలో ఈ శ్రీధర్ రావు డి ఈ భరత సింహారెడ్డి పాల్గొన్నారు

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**సదాశివపేట అక్టోబర్ 16(జనం సాక్షి) :** మండల పరిధిలోని గొల్లగూడెం మరియు సదాశివపేట బైపాస్ జంక్షన్ వద్ద ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ గారి కాంస్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లెటర్ ప్యాడ్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు శివరాజ్ పాటిల్ ,సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ,సదాశివపేట చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ లు బుధవారం అందజేశారు. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుకు స్థలం కేటాయిస్తే విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని వారు తెలిపారు.



# ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

- **బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫరూక్**




**మహబూబ్ నగర్, బ్యూరో, (జనంసాక్షి):**ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫరూక్ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెూం శాఖ ప్రస్తుతం ముఖ్యమంత్రి దగ్గరే ఉందని, ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం అంశంపై ఎంఐఎం పార్టీ అధినేతలైన ఓవైసిలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇటు ప్రభుత్వం, అటు ఎంఐఎం పార్టీ స్పందించకపోవడాన్ని చూస్తుంటే పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. అమ్మవారి విగ్రహం ధ్వంసం పాల్పడిన వ్యక్తి ఓ పిచ్చోడని చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, పిచ్చోడైతే దేవాలయం ముందు ఉన్న కార్లను, బైకులను కూడా ధ్వంసం చెయ్యాలి. అవేవీ ముట్టుకోకుండా గుడిలోకి వెళ్లి విగ్రహాన్ని ఎందుకు ధ్వంసం చేయడం జరిగిందో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. ఏ మతస్తులైన తమ మతాన్ని ఆచరిస్తూ ఇతర మతాలను గౌరవించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యూసుఫ్ బాయ్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏమి రషీద్, నాయకులు ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు గడువులోపు అనుమతులు మంజూరు చేయాలి

- **జిల్లా కలెక్టర్ విజయేందిర బోయ**



**మహబూబ్‌నగర్,బ్యూరో,(జనంసాక్షి):**జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి.ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 6, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి14, దివ్యాంగులు ఒకరు మొత్తం 21 మందికి పెట్టుబడి సబ్సిడీ మంజూరికి కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జి.ఎం. శ్రీలక్ష్మి, గనులశాఖ ఏ.డి. సంజయ్ కుమార్,భూగర్భ జలవనరుల శాఖ డి.డి. రమాదేవి, సహాయ కార్మిక శాఖ కమిషనర్ స్వామి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# జాతీయస్థాయి క్రీడాకారుని సన్మానించిన ఎమ్మెల్యే




**మక్తల్, అక్టోబర్ 16 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు గత నెల 18వ తేదీన కరీంనగర్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన 43వ షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ బాల బాలికల ఎంపికలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా షూటింగ్ బాల్ తరుపున మక్తల్ లిటిల్ ఏంజెల్ స్కూల్ విద్యార్థి మమ్మద్ పరహాన్ రాష్ట్రస్థాయిలో ఆడి అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి, జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతీయస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన మమ్మద్ పరహాన్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించి మక్తల్ కీర్తి ప్రతిష్టలు పెంచాలని అన్నారు. క్రీడలకు నా వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థిని అందుకు కృషిచేసిన పిఈటి దామోదర్‌ను అభినందించారు. మమ్మద్ పరాహాన్ వచ్చే నవంబర్ 27 నుండి 30 వరకు బీహార్ రాష్ట్ర బుద్ధగయలో జరుగు 43వ జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ క్రీడల్లో తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు తరపున పాల్గొంటారని పిఈటి దామోదర్ తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికైన మమ్మద్ పరహాను అందుకు కృషిచేసిన పిఈటిబి. దామోదర్‌ను రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్, విశ్రాంత పిఈటి బి.గోపాలం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి మహ్మద్ మాలిక్, కాంగ్రెస్ నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలు అండగా ఉంటాం

- **మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా శివంపేట్ మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ**



**తూప్రాన్,సెప్టెంబర్16(జనంసాక్షి):**శివంపెట్ మండలం ఉషీరికపల్లె దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు భక్తుల కుంటుపాలకు అండగా ఉంటామని ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్థిక సహాయాన్ని ఇప్పించడానికి అండగా ఉంటామని శివంపేట మాజీ జెడ్పిటిసి పబ్బమ్మ మహేష్ కుమార్ మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ తెలిపారుతూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి శవాలను తరలించగా బంధువులను పరామర్శించడానికి నాయకులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. శివంపెట్ మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ,జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు.కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయం నిమిత్తం 25,000 రూ. అందజేసినట్లు పబ్బ మహేష్ తెలిపారు ప్రమాద స్థలంలో తీవ్ర మలుపు తిరుగుడు ఉండటంతో అక్కడ చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి అని ఇంతకు ముందు కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకెళ్ళి ప్రమాదాలకు కారణం అవుతున్న రహదారి మరమ్మతులకు కృషి చేస్తామని తెలిపారు.

## వాల్మీకి హక్కుల పోరాట యోధుడు కీర్తిశేషులు లక్ష్మీనారాయణ వర్ధంతిని

- **డిసిసిబి అధ్యక్షుడు, జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్**



**శ్రీరంగాపూర్,అక్టోబర్16 (జనంసాక్షి):**శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాష్ట్ర వాల్మీకి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కీర్తిశేషులు సంద లక్ష్మీనారాయణ గారి వర్ధంతిని మండల కేంద్రంలోఆయన చేసిన సేవలను కొనియాడుతూ వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి డిసిసిబి అధ్యక్షుడు మరియుజడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్ మాజీ వార్డు నెంబర్ మద్దిలేటి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సొప్పరి రమేష్ గాలన్న రవి మధు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చుతా

- **మెదక్ నియోజక వర్గంలో బీటి రోడ్లకు 15 కోట్లు మంజూరు**
- **మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**



మెదక్ బ్యూరో, అక్టోబర్ 16( జనం సాక్షి):ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. మెదక్ నియోజక వర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన బీటి రోడ్లకు మొత్తంగా 15 కోట్లు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ప్రతి పల్లెలో కూడా రోడ్డు లేకుండా ఏ పల్లె కూడా ఉండద్దు అనే లక్ష్యంతో పనిచేస్తానని ఆయన తెలిపారు. అంతే కాకుండా మెదక్ ప్రాంత అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలన్నింటిని సత్వరమే పూర్తి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# డీఎస్సీ 2024లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు




**మెదక్,బ్యూరో,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని పలు పాఠశాలలో ఖాళీలకు నిర్వహించిన డీస్సీ 2024లో అర్హ త సాధించి ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు జిల్లా విద్యాధికారి ఉత్తర్వులను అనుసరించి కొల్చా రం ఎంఈవో సత్యనారాయణ రావు బుధవా రం నియామక పత్రాలు అందజేశారు. కొ ల్చారం ప్రాథమికోన్నత పాఠశాలలో ముగ్గురు, ప్రాథమిక పాఠశాలలో ఒకరు,లో అంసాన్పల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకరు, రాంపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఒక ఉపాధ్యాయునికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు సాయి కుమార్, ఎంఐఎస్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం

**జోగిపేట, అక్టోబర్16: (జనంసాక్షి):**



అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో వచ్చే నెల నవంబర్ 19 నుంచి 21వ తేదీ వరకు జరిగే విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలకు హాజరుకావాలని బుధవారం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పి. నారాయణ, అందోల్ నియోజకవర్గ ముదిరాజ్ కన్వీనర్ డిబి. నాగభూషణంలు మాజీ మంత్రి హరీష్ రావును కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేసి కార్యక్రమాలకు మాజీ మంత్రి హరీష్ రావును వారు ఆహ్వానించారు. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవ కార్యక్రమాలకు తప్పక హాజరవుతానని హరీష్ రావు అన్నారు. హరీష్ రావుతో పాటు శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ని కూడా కలిసి పుష్పగుచ్చం అందించి కార్యక్రమానికి ఆహ్వానించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- **ప్యాక్స్ చైర్మెన్ పేర్యాల దేవేందర్ రావు**

**కోహెడ, అక్టోబర్ 16: (జనంసాక్షి):** మండలంలోని కోహెడ ప్రాథమిక సహకార సంఘము ఆధ్వర్యం లో సముద్రాల,వెంకటేశ్వర పల్లి, సీసీపల్లి గ్రామాలలోప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కేంద్రాలను బుధవారం కోహెడ పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి సరైన మద్దతూ ధరను స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ ముంజ మల్లికార్జున్ ,ప్యాక్స్ డైరెక్టర్స్ జేరిపోతుల మనెమ్మ,గుండ తిరుపతి, నాయకులు తూటి బాపురెడ్డి, తూటి చంద్రారెడ్డి, భీంరెడ్డి రాజిరెడ్డి, భీంరెడ్డి తిరుపతిరెడ్డి, బొజ్జ రమేష్,కొల్ల రాంరెడ్డి,పూల బాలయ్య, చింతకింది శంకర్, గోపగోని సుబాష్,రైతు సోదరులు, హమాలీలు, ప్యాక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా కబ్జాలో ఉన్నాం ఆ భూమి మాకే కావాలి





**తూప్రాన్, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** 30 ఏళ్లుగా కబ్జాలో ఉన్నాం ఆ భూమిలోనే మా పూర్వీకుల గోరీలు ఉన్నాయి ఆ భూమి మాది అంటూ తమ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమపై దాడి చేయడానికి వస్తున్నారని వారి నుండి రక్షణ కల్పించాలని ఆ భూమి మాకే ఉండే టట్లు చేయాలని రావెల్లి గ్రామానికి చెందిన మన్ని ఎంకమ్మ మన్ని ఇందిరమ్మ వారి కుటుంబ సభ్యులు తూప్రాన్ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు మండలంలోని రావెల్లి గ్రామానికి చెందిన మన్ని ఎంకమ్మ మన్ని ఇందిరమ్మ శివారులో సర్వేనెంబర్ 288లో 30 సంవత్సరాలుగా కాస్తూ కబ్జాలో ఉన్నారు ఆ భూమిలోని తమ పూర్వీకుల స్మశాన వాటికలు ఉన్నాయి తమ గ్రామానికి చెందిన మంగలి మణెమ్మ మరియు వారి కుమారులు ఆ భూమి మాది అంటూ దౌర్జన్యం చేస్తూ దాడులకు చేస్తున్నారని ఆరోపించారు తమ కుటుంబానికి ఆ భూమి ఏ దిక్కు అని ఆ భూమి మాకే కావాలంటూ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు తనపై దాడి చేసిన వ్యక్తుల నుండి రక్షణ కల్పించాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మన్నే ఎంకమ్మ ఇందిరమ్మ కుటుంబ సభ్యులు శ్రీకాంత్ లింగం వెంకటమ్మ మల్లమ్మ లక్ష్మీ వీరేష్ మహేశ్వర్ స్మృతి అమృత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు ఈ విషయంపై తహసిల్దార్ విజయలక్ష్మి వివరణ కోరగా 288 సర్వే నెంబర్లు గతంలో కొందరికి అసైన్ పట్టా వచ్చిందని కానీ వారు కాస్తులో కానీ కబ్జా లో లేరని 2022లో కాస్తు లో ఉన్నట్లు పౌతి చేశారని కానీ వారు కబ్జాలో లేరని ఆమె చెప్పారు ఇట్టి భూమి విషయంపై పూర్తిస్థాయి రికార్డులను వాస్తవ పరిస్థితులను తెలిసి కొని ఆర్డీవోకు జిల్లా కలెక్టర్కు రిపోర్ట్ ఇవ్వనున్నట్లు ఆమె చెప్పారు

# జెడ్పి పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- కార్పొరేట్ రమణ స్థాయిలో నాణ్యమైన విద్య బోధించాలి
- ఫ్రైడే డ్రై డే కచ్చితంగా అమలు చేయాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ



**చిన్నశంకరంపేట,అక్టోబర్ 16(జనంసాక్షి):** చిన్నశంకరంపేట మండలంలోని బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలను, బుధవారం సందర్శించి, మౌలిక వసతులను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు మండల కేంద్రంలోని వీధుల గుండుగా, శానిటేషన్ పరిశీలించారు. గ్రామపంచాయతీ నిర్మించిన టాయిలెట్లను, పరిసరాలను స్వయంగాపరిశీలించిఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ఏవైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ, ఫ్రైడే డ్రై డే ఖచ్చితంగా అమలు చేయాలని, వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సాయంకాలం పంచాయతీ సిబ్బంది సహకారంతో ఫాగింగ్ కార్యక్రమంచేపట్టాలనిఆదేశించారు. ప్రజలు కూడా దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, గిరిరాణి, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి వరి ధాన్యముకు 500 రూపాయలు బోనస్



**కృష్ణ, అక్టోబర్ 16 (జనంసాక్షి):** కృష్ణ మండలం హిందూపూర్ గ్రామంలో ఐకెపి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి అద్వరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వానకాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం వరి ధాన్యానికి ప్రోత్సాహంగా 500 రూపాయలు బోనాసో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున రైతులు సద్వినియోగం పరుచుకోవాలని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్ట పోకూడదని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలకు కామన్ గ్రేడ్ 2300/- రూపాయలు కోనుగోలు చేస్తుందని రైతులు శుభ్రం చేసి పోల్లు , తేమ లేకుండా 17% లోపు ఉండేలా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీ వాకటి శ్రీహరి, డిఎస్ఓ సుదర్శన్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ అంజయ్య, డిపిఎం జయన్న, తాసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జానయ్య, ఇన్చార్జ్ ఏపిఎం బసవరాజ్, మండల సమైక్య అధ్యక్షురాలు మారెమ్మ,కార్యదర్శి దేవేంద్రమ్మ, వివో ఏ మహేందర్ మరియు శంకరమ్మ, రైతులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఏడ్లు మృతి



**దౌల్తాబాద్ అక్టోబర్ 16(జనంసాక్షి):**పిడుగుపా టుకు గురై రెండు ఏడ్లు మృత్యువాత పడ్డ ఘటన దౌల్తాబాద్ మండల పరిధిలో ఇందు ప్రియల్ గ్రామంలో చోటు చేసుకు ంది. గ్రామానికి చెందిన గజ్వేల్ రాములు అనే రైతుకు రెండు ఏడ్లు ఉన్నాయి. బుదవారం ఉదయం ఉరుములు, మెరుపులు తో వర్షం రావడంతో రైతు రెండు ఏడ్లను ఊరి చివరన ఉన్న వేప చెట్టుకింద కట్టేశాడు. అయితే ఆ చెట్టుపై పిడుగు పడటంతో రెండు ఏడ్లు అక్కడికక్కడే మృతి చెందాయి. రైతు కు జీవానాధారమైన ఏడ్లు మృతి చెందడంతో రైతు కన్నీరుమున్నీరు అవుతున్నాడు. ఏడ్లు మృతితో లక్ష రూపాయలకు పైగా నష్టం వచ్చిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రాములు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**నిజంపేట్, అక్టోబర్ 16(జనంసాక్షి):**నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగామంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువమందివైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. నిజాంపేట్‌లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ ,శ్రీకాంత్ ,వెంకటేశం, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- హుస్నాబాద్ ఎస్ఐ మహేష్




**హుస్నాబాద్, (జనంసాక్షి):** సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హుస్నా బాద్ ఎస్ఐ మహేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ లోని సిద్ధార్థ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్‌టచ్ బాడ్‌టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థి దశ చాలా కీలక మని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచిం చారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకు మార్ తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**హుస్నాబాద్,(జనంసాక్షి):**హుస్నాబాద్ అరేపల్లి గొర్రెల పెంపకం దారుల సంగం అధ్యక్షులు కాశబోయిన సంపత్ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటూ వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు వేశారు. పశువులు వున్న ప్రతి ఒక్కరూ తమ పశువులకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని వ్యాక్సిన్ వేసిన పశువులకు గాలి కుంటూ వ్యాధి వచ్చే అవకాశాలు వుండవని,పశువుకు వ్యాధి రాక ముందే జాగ్రత్తలు తీసుకోవాలని వెటర్నరీ డాక్టర్ వెంకట్ రెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణు యాదవ్,యాదవ సంఘం అధ్యక్షుడు గొర్ల లింగయ్య ,డాక్టర్ విజయ, వార్డ్ ప్రజలు,వెటర్నరీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు సీజనల్ టీకాలు వేయించాలి



**కృష్ణ, అక్టోబర్ 16 (జనంసాక్షి):**మూడు నెలల వయస్సు పైబడిన దూడలకు, ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివా రణ టీకాలు వేయించడం వల్ల వ్యాధిని సులభంగా నివారిం చవ చ్చని దానికి పాడే రైతులు అందరూ విధిగా తమ పశువులకు టీకాలు వేయిం చాలని సూచించారు. బుధవారం కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో పశుసంవ ర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్యాధికారి రాఘవేం ద్ర గౌడ్. పశువులకు సిజినల్ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. గాలిగుంట వ్యాధి వైరస్ వల్ల వస్తుందని ఈ వ్యాధి సోకిన పశువుల అధిక జ్వరం కలిగి ఉండటంతో పాటు నోటీలో పుండ్లు ఏర్పడి మేత మేయలేక పోవడం ఖాళీ గిట్టలలో పుండ్లు ఏర్పడి నడవలేక పోతాయని పాల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి పాడే రైతులకు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంటుందని తెలియజేశారు. గాలికుంటు వ్యాధి నివారణీకలు వేయించడం వల్ల వ్యాధిని సులభంగా నివారించవచ్చని సూచించారు. ప్రతి పశు చెవికి గుర్తింపు చెవి పోగుల ట్యాగు ఉండాలని పోగుల నెంబర్ లేని పశువులు చెవికి కచ్చితంగా గుర్తింపు పుట్టాడు వేయించాలన్నారు. పాడే రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాఘవేందర్ గౌడ్ వైద్యాధికారి, లింగప్ప గోపాలమిత్ర, హనుమంతరావు, రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# షాపూర్‌లో ఘనంగా పండుగొల్ల సాయన్న విగ్రహావిష్కరణ

◆ ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసభ సభ్యులు తుడి మేఘా రెడ్డి





**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 16 (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పండుగొల్ల సాయన్న విగ్రహా విష్కరణ కార్యక్రమం స్థానిక ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో ఘన ంగా నిర్వహించారు,ముఖ్య అతిథిగా శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి పాల్గొని ముదిరాజ్ సంగం గ్రామా మండల నాయకులతో కలసి పండుగొల్ల సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిష్కరిం చారు, అనంతరం శాసన సభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ షాపూర్ పండుగొల్ల సాయన్న విగ్రహవిష్కరణలో మేము పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని పండుగొల్ల సాయన్న చరిత్ర గణానియామైనది దేశ్ ముఖ్ లకు ఎదురు తిరిగి పేద ప్రజలే కడుపుని ంపిన గొప్ప వ్యక్తి పండుగొల్ల సాయన్న మన పాలమూరు ముద్దుబిడ్డ మోదగోనిపల్లె నవా బ్ పేట మండలంలో జన్మించినా సాయన్న నిజంకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు అండదండాలుగా నిలిచారన్నారు రాష్ట్ర ఏర్పాటు అనంతరం దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు ఆయన గురించి తెలుసుకుంటున్నారు రబిన్ ఉడ్‌గా పేరు గంచారు అని అన్నారు ,షాపూర్ గ్రామస్థులు పార్టీలకు అతీతంగా రాబోవు ఇందిరమ్మ ఇల్లు ను అర్హులైన వారి జాబితాను తయారు చేయండి అన్ని పార్టీల నాయ కులు చొరవ తీసుకొని ఇల్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వానికి సహ కరించండి మీరు ఇచ్చే జాబితా ప్రకారం అందరికి ఇందిరమ్మ పక్క ఇల్లను కట్టించి ఇచ్చేలా ఇప్పించే కృషి చేస్తానని ఆదర్శ గ్రామంగా షాపూర్ కు పేరు వచ్చేలా మి తో పాటు నేను కూడా పని చేస్తానని అన్నారు ముదిరాజ్ కమ్యూని హాల్ నిర్మించుటకు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందస్తానని అన్నారు గ్రామానికి వచ్చే ప్రధాన రోడ్డు సమస్యలను అతి త్వరలోనే పూర్తి చేస్తానని సమావేశంలో మేఘా రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంగం జిల్లా డైరెక్టర్ అనమోని కృష్ణయ్య సింగల్ విండో మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి కంబం నరేష్ లక్ష్మయ్య ముదిరజ్ వెంకట్రావు బాల ఆంజనేయులు గౌడ్ మాన్యం గౌడ్ సమ్యాల ఆంజనేయులు ముదిరాజ్ మాజీ ఎంపిటిసి విజయ లక్ష్మి శ్రీనివా సులు కంబం రవి, ముదిరాజ్, రాంచందర్, ఆంజనేయులు సాయిలు ముదిరాజ్, గొడుగు సత్యం,గోపాల్, ప్రభాకర్ రెడ్డి, షాపూ ర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**మఖ్తల్, అక్టోబర్ 16 (జనంసాక్షి) :**ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, కమ్యూనల్ గొడవ లకు వెళ్లరాదని, సోషల్ మీడియాలో అనుచి త పోస్టులు పెట్టరాదని, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం పలు సామాజిక అంశాలపై మక్తల్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువ వడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చినాయి అని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనాపై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని అన్నారు. మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని సూచిం చారు. ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికా కుండా అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. ప్రజలు అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు, కాల్ చేసి సమాచారం ఇవ్వా లని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏయస్ ఐ శంకరయ్య, నాయక్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 2బీహెచ్‌కే కాలనీల రోడ్లు రూ.6.2కోట్ల నిధులు

◆ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి,అక్టోబర్16(జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్ రూముల కాలనీల్లో సీసీ రోడ్ల కొరకు రూ.6కోట్ల 20 లక్షల నిధు లు మంజూరీ చేయించానని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడిం చారు చిట్యాల రోడ్ 2 బీహెచ్ కే కాలనీ వాసులు బుధవారం వనపర్తి తిరుమల హిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి కాలనీ సమస్యల గురి ంచి చర్చించారు .చైతన్య స్కూల్ నుంచి 2 బీహెచ్‌కే కాలనీ చివరి వర కు ఉన్న మట్టి రోడుపై పెద్ద పెద్ద గుంతలు పడి బురదమయం అయిం దని, వాహనదారులు, పాదచారులు నడవడానికి వీలు లేకుండా అయిందని తెలిపారు. చాలా మంది బైకులపై నుంచి కిందపడి గాయా ల పాలయ్యారని, ఓ వ్యక్తి మృతి చెందాడని ఎమ్మెల్యేకు వివరించాలు .అందుకు స్పందించిన మేఘారెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ల పనులకు టెండర్లు పిలిచారని, అవి త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు, మట్టి రోడ్డకు వెంటనే మొరం కొట్టించి గుంతలు పూడ్పిస్తానని హామీ ఇచ్చారు, అమృత్ పథకం కింద 2బీహెచ్ కేలను కూడా చేర్చామని, అనుమతి వచ్చిన వెంటనే తాగునీటి వసతి కల్పిస్తానని వెల్లడించారు, తనకు ప్రచారం చేసుకోవాలన్న తాపత్రయం లేదని ప్రజల అవసరాలు తీర్చుడమే ప్రాధాన్యంగా పని చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు మండ్ల రాజు, నిరంజన్, సిద్దీఖ్ అశ్రఫీ, ఖలీల్ అహ్మద్ ,రాధ, మొహిసీన్, డీసీఎం మగ్బూల్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

◆ మండల ఇంచార్జి పశువైద్యాధికారి డా.పుష్పలత



**రాజోలి, అక్టోబర్ 16 (జనంసాక్షి) :** మండలంలోని మానుదొడ్డి, తుమ్మిళ్ల గ్రామాలలో పశు వైద్యధికారి పుష్పలత ఆధ్వర్యంలో బుధవారం 378 పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు వేశామని పశువైద్యాధికారి పుష్పలత తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..అందరు పశు పెంపకందారులు తమ పశువులకు గాలి కుంటూ వ్యాధి సోకకుండా టీకాలు వేసుకో వాలన్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం, నీరసం, కొద్దిపాటి ఎండకు కూడా రొప్ప డం,చూడి పశువులు ఈసుకుపోవడం, ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు గాలి కుంటు వ్యాధిగా నిర్ధారణ చేసుకోని రైతులు టీకాలు వేయించాలి. మండలంలోని రైతులు ఈ విషయాన్ని గమనించి తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకితే నివారణకు వెంటనే టీకాలు వేయించాలని పుష్పలత సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కార్తీక్, పాలాగు, భాస్కర్, సతీష్, సురేష్, రాఘవేంద్ర, మరియు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వినాయకుడి విగ్రహం ధ్వంసం

◆ నిందితుని కఠినంగా శిక్షించాలంటూ సీఐకి వినతి





**సదాశివపేట అక్టోబర్ 16(జనంసాక్షి):**పట్టణంలోని ప్రభు మందిర్ వద్ద హనుమాన్ దేవాలయంలో వినాయకుడి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. విషయాన్ని తెలుసుకున్న కాలనీవాసులు, పలు రాజ కీయ పార్టీ నాయకులు , విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ఘటన స్థలా న్ని సందర్శించారు. వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అన ంతరం వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగు లను కఠిన ంగా శిక్షించాలని హిందూ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సీఐ మహేష్ గౌడ్‌కు వినతిపత్రంఅందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఇటీవలే హిందూ దేవాలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని అన్నారు. కొంతమంది మతోన్మాద శక్తులు దాడులకు పాల్పడుతూ మత కల్లోలాలు సృష్టించేందుకు ప్రయత్నిసు_్నారని మండిపడ్డారు. కొద్ది రోజుల క్రిందనే హైదరాబాదులో జరిగిన సంఘటనను గుర్తు చేశారు. దోషులు ఎంతటి వారైనా అరెస్టు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

◆ కలెక్టర్‌కు బికేఎస్ వినతి



**నారాయణపేట,జిల్లాబ్యూరో, (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస రైతులు నష్టపోకు ండా చర్యలు తీసుకోవాలని బి కే ఎస్ జిల్లా కార్యదర్శి పి.అనంత రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పత్తి పంటను అమ్ముకుంటు న్న సందర్భంగా సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనందున ప్రైవేటు వ్యాపార స్తుల దగ్గర తక్కువ ధరకు అమ్ముకుంటు రైతులు నష్టపోతు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సిసిఐ ద్వారా వెంటనే కొనుగోలు ప్రారం భించాలని కలెక్టర్ రైత ంగపరంగా వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు కలెక్టర్ ,మార్కెటి ంగ్ డిఎంఓతో మాట్లాడడం జరిగి ందన్నారు వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి , శాసముల బాలప్ప , అనంత పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప , ఉపాధ్యక్షులు తంగ్ విశ్వనాథ్ రెడ్డి , బాపనపల్లి రాము, పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్, లక్ష్మప్ప, బుగ్గ ప్ప తదితర రైతులు పాల్గొన్నారు

# రైతులకు సకాలంలో గన్ని బ్యాగులు అందించాలి

- మిల్లర్లు తేమ పేరుతో ఇష్టానుసారంగా కోతలు పెడితే సహించే ప్రసక్తే లేదు
- ఇబ్బందులకు గురి చేస్తే అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**మాగనూర్, (జనంసాక్షి):** రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఆ నాడు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, నేడు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు. ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వరి సన్న రకాలకు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో బాగంగా ఇచ్చిన హామీ మేరకు 500 బొనస్‌ను అందించనున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, అక్టోబర్ 16 (జనంసాక్షి):**అలంపూర్ మాంటిస్సోరి స్కూల్ కరస్పాండెంట్ రవి ప్రకాష్ అన్న కృష్ణ మోహన్ కుమార్తె లోహిత్ చౌదరి వెడ్స్ శ్రీవైష్ణవిల వివాహ వేడుకకు బుధవారం పంచలింగాల మాంటిస్సోరి ఒలంపస్ స్కూల్‌లో అలంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతికి



**న్యాల్ కల్, అక్టోబర్ 16,(జనంసాక్షి) :** శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించేందుకు నిర్వాహక భక్తులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 17, గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మండలం లోని వాల్మీకి మహర్షి, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పా ట్లను సిద్ధం చేశారు. మండలంలోని రాజోళ, ఖలీల్ పూర్, హద్దు నూర్, రేజింతల్, న్యాల్ కల్, తదితర గ్రామాల్లో మహర్షి దేవాలయాలు, మహర్షి ప్రధాన కూడ లేల వద్ద ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేపట్టను న్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో వాహన ర్యాలీ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. రాజోళ గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో గ్రామం నుండి జహీరాబాద్ బీదర్ రోడ్డు, గంగ్వార్ ప్రధాన కూడలి వరకు ద్విచక్ర ర్యాలీ చేపట్టనున్నారు.

# విదేశీ విద్యనిధికి దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):**అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథ కానికి ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి తెలిపారు.నారాయణ పేటజిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ-విద్యార్థులు అంబేద్కర్ విదేశి విద్యానిధికి గాను దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 29. వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వము అవకాశం కల్పించినట్లు తెలిపారు.మెడిసిన్,ఇంజినీరింగ్,ఫార్మసి,నర్సింగ్,సైన్స్,హుమానటీస్ తదితర కోర్సులు పూర్తిచేసినవారు పై చదువులు విదేశాలలో చదువకోరేవిద్యార్థినీ-విద్యార్థులు ధరఖాస్తులు నేరుగా ఈబిపాస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,రఖాస్తుదారులు కుటుంబ ఆదాయం 5లక్షలకు మించకుండావయస్సు35సం.లోపు ఉండాలని తెలిపారు.ఈ పథకం కుటుంబం లో ఒకరికి మాత్రమేనని డిగ్రీ పరీక్షలో 60శాతం మార్కులు కలిగి ఉండాలని గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని, జి అర్ సి,జిఎంఎటి,టిఓఎఫ్ఈఏఎల్,ఐ,ఈ,ఎల్‌టిఎస్ లో 60 శాతం మార్కులు కలిగిన వారు అర్హులని ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి



**మఖ్తల్, అక్టోబర్ 16 (జనంసాక్షి) :**మక్తల్ మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నరేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఐఎఫ్‌టిపి జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ పాల్గొన్నారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ మండల పరిధిలో 130కి పైగా గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికులకు సేఫ్టకిట్స్ ఇవ్వడం లేదన్నారు. రెండు నెలలు వేతనాలు పెండింగ్లో పెట్టుకుని కార్మికులతో పని చేయించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు జతల బట్టలు, ప్రతినెల సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. మురికి పనులు చేసే కార్మికులకు క్రిమి కీటకాలు సోకి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ అధికారుల పరిపాలన సందర్భాలలో గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాన్ని ముందుకు నడపడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని ఎడల జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మల్లేష్, రాము, నరసింహులు, వెంకటయ్య, చంద్రప్ప, నబి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కేంద్రంలో లబ్ది పొందని వారు సంప్రదించాలి

- జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, బ్యూరో, అక్టోబర్16( జనంసాక్షి):**మహాలక్ష్మి, గృహజ్యోతి కొరకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందని లబ్ధిదారులు ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.బుధవారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొరకు గృహజ్యోతి పథకాలకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని ఇంకా మంజూరు కానివారు, లబ్ధి పొందని వారు తమ సమీప ప్రజాపాలన కేంద్రంలో తగు ఆధారాలతో సంప్రదించాలని కలక్టర్ సూచించారు. మహాలక్ష్మి కొరకు గ్యాస్ పాస్ పుస్తకం, గృహజ్యోతీ కొరకు విద్యుత్ బిల్లు తీసుకువెళ్ళి ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. అన్ని మండల అభివృద్ధి కార్యాలయాల్లో, అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో, కలక్టరేట్ లో సైతం ఒక ప్రజాపాలన కేంద్రం పనిచేస్తుందని తెలియజేశారు . ఇందుకు సంబంధించిన మార్గనిర్దేశాలను కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మహాలక్ష్మి, గృహజ్యోతీ పథకం వర్తింపజేయాలని అధికారులను సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి.టిలు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘం నూతన భవనంను ప్రారంభించిన ఎంఎల్ఏ

- ముదిరాజులను ఆర్థిక రాజకీయంగా ఆదుకుంటాం
- ఎంఎల్ఏ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్,అక్టోబర్16(జనంసాక్షి):**నాగర్ కర్నూల్ మండలం పెద్ద ముద్దనూరు గ్రామంలో గ్రామ మత్స్య సహకార సంఘంనూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రాభించారు. ఈ కార్యక్రమం పెద్ద ముద్దునూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజులను ప్రభుత్వ తరపున రాజకీయంగా, ఆర్థికంగా బలపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారికి అన్ని రకాలుగా అండగా వుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు, రాయితీలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా, నాణ్యమైన చేప పిల్లల సీడ్ ను పంపిణీ చేసే విధంగా అధికారులు పని చేయాలని సూచి ంచడం జరిగినది.ఈ కార్యక్ర మంలో జిల్లా మత్స్య శాఖ చైర్మన్ వాకిటి ఆంజనేయులు,నాగర్ కర్నూ ల్ వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గంగనమోని కురుమయ్య, బిజినపల్లి మాజీ సర్పంచ్ గంగన మోని తిరుపతయ్య,ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి మహేష్, నాయకులు చాపల స్వామి, శివకు మార్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 16(జనంసాక్షి):**మునిపల్లి మండలంలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు నూతన ఉపాధ్యాయులు బుధవారం విధుల్లో చేరారు. మునిపల్లి మండలంలోని తాటిపల్లి ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రము ఉపాధ్యాయులుగా జనార్దన్,అంతారం ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులుగా రామకృష్ణ, పెద్దచెల్మెడ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులుగా రవీందర్, గార్లపల్లి తెలుగు ఉపాధ్యాయులుగా గోపాల్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా ఎస్.గోపాల్‌లు విధుల్లో చేరారు. ప్రాథమిక పాఠశాలల్లో నూతనంగా చేరే ఉపాధ్యాయులకు ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి భీమ్ సింగ్, ధ్రువీకరణ పత్రాలు తనిఖీ చేసి నియామక పత్రాలను అందించారు. ఉన్నత పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకీ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నియామక పత్రాలను అందించి పాఠశాలల్లో చేర్చుకున్నారు. పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు నూతనంగా విధుల్లోకి చేరుతున్న ఉపాధ్యాయులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీం సింగ్, పీఆర్ టీయూ సంఘ మండల అధ్యక్షులు చంద్రమౌళి,ఇతర నాయకులు అశోక్ కుమార్, సిద్దేశ్వర్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

◆ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి




**నాగల్గిద్ద అక్టోబర్ 16 (జనంసాక్షి):**పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని , ప్రతి ఒక్కరూ పొగాకు వాడకంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.చప్టా కె గ్రామం నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు సేవించే వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ చుట్ట, సిగరెట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటి వాటిని ఉపయోగించరాదన్నారు. వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్ నోటి క్యాన్సర్, శ్వాస కోస, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు . బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ (4) ప్రకారం నేరమని రూ. 200/- జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజ్ లను వేయడం సెక్షన్ 5 ప్రకారం నేరమని తెలిపారు. ఈ చర్యకు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధిస్తారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు చప్టా కె పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ నరసింహులు, ఉపాధ్యాయలు శ్రీనివాస్, ఈశ్వరయ్య,శ్రీనివాస్ రెడ్డి, మారుతి, బాబురావు విద్యార్థి విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.

# రాఘవపూర్‌లో హత్యాయత్నం నిందితుల అరెస్ట్

◆ జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు



**న్యాల్ కల్, అక్టోబర్ 16, (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రాఘవపూర్ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక (15)ను తరచుగా వేధిస్తున్న ఓ యువకుడు, అందుకు సహకరించిన ఇద్దరు వ్యక్తుల (తల్లి దండ్రులు)పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన క్యాసారం సంగమేశ్వర్ (27), క్యాసారం అర్జున్ (55), క్యాసారం అనుషమ్మ (50) లు రాఘవపూర్ గ్రామానికి చెందిన వీర్ గొండ కుమారుడు దత్తు (39) పై ఈ నెల 12, విజయదశమి రోజున రాత్రి 11:30 గంటల సమయంలో సంగమేశ్వర్, అర్జున్, అనుషమ్మలు గొడ్డలి, కర్రతో దత్తు (39) పై దాడి చేశారు. గత కొన్ని నెలలుగా క్యాసారం సంగమేశ్వర్.. దత్తు కుటుంబానికి చెందిన ఓ మైనర్ బాలికను వేధిస్తుండేవాడు. పలుమార్లు సర్ది చెప్పిన ఫలితం లేకుండా పోయింది. హైదరాబాదులో జీవనం సాగిస్తున్న దత్తు విజయదశమి పండుగ రోజున స్వగ్రామం రాఘవపూర్ గ్రామానికి రావడంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో దత్తుపై దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన దత్తును మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం దత్తు ఆరోగ్యం నిలకడగా ఉంది. దత్తు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. ఏవన్‌గా సంగమేశ్వర్, ఏటుగా అర్జున్, ఏత్రీ గా అనుషమ్మలను అరెస్టు చేసి బుధవారం సాయంత్రం జైలుకు తరలించామని సీఐ చెక్కుల హనుమంతు తెలిపారు.

# రంగంపేట పాఠశాలలో గర్ల్ థీమ్ గర్ల్స్ విజన్ ఫర్‌ది ఫ్యూచం







**మెదక్ బ్యూరో, అక్టోబర్ 16 (జనంసాక్షి):**కొల్చారం మండలంలోని రంగంపేట్ జెడ్పీ హైస్కూల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ అధ్యరం లోబుధవారం ఇంటర్నేషనల్ డే ఆఫ్‌ది గర్ల్ థీమ్ గర్ల్స్ విజన్ ఫర్‌ది ఫ్యూచర్ కార్యక్రమం నిర్వహించారు. భవిష్యత్తు కోసం ఆశాజనకంగా ఆడపిల్లలందరికీ రక్షణ, గౌరవం మరియు సాధికారత కల్పించేందుకు్న ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారని జెండర్ స్పెషలిస్ట్ నాగమణి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అమ్మాయిలు నాయకత్వం వహించినప్పుడు, ప్రభావం తక్షణమే, విస్తృతంగా చేరుకుంటుందన్నారు. కుటుంబాలు, సంఘాలు , ఆర్థిక వ్యవస్థలు అన్నీ బలంగా ఉంటాయి, మన భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుందన్నారు.ప్రతి అమ్మాయి తన సామర్థ్యాన్ని నెరవేర్చుకోగల భవిష్యత్తు వైపు పురోగతిని వేగవంతం చేసే నిరూపితమైన పరిష్కారాలలో బాలికలతో,వారి కోసం మారుతున్న పరిష్కారాలు అమ్మా యిలపై పెట్టుబడి పెట్టడం వారికి సరైన పని మాత్రమే కాదు, వారి కుటుంబాలు, సంఘాలు, మొత్తం సమాజాలపై సానుకూల ప్రభావాలను తెస్తుందని యుక్తవ యస్సులో ఉన్న బాలికల హక్కులను ప్రోత్సహించడం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువకుల ప్రాధాన్యతల ఆధారంగా, బాలికల జీవితా లను మార్చగల,వారి భవిష్యత్తును సురక్షితం చేసే భాగస్వా మ్యంలో ఐదు కీలక పరిష్కారాలు ఉన్నాయిని వివరించారు. మహిళా సాధికారిక కేంద్రం వారు జెండర్ స్పెషలిస్ట్, కవిత మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ గురించి. మూవీ ద్వారా విద్యార్థులకు వివరించారు బాలికలకు, పోక్స్ యాక్ట్ గురించి వివరించారు. అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నెంబర్స్181, 1098, 100 అత్యవసరంలో ఉపయోగించుకోవాలని కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు , సమతుల ఆహారం, ఆకుకూరలు తీసుకోవాలని తెలియజేయడమైనది. పిల్లల పెరుగుదల కుంటూ పడితే జరిగే అనర్థాల గురించి తీవ్ర లోప పోషణ గురించి తెలియజేశారు. ఎస్ ఎఫ్ ఎల్ రమేష్ మాట్లాడుతు సైబర్ క్రైమ్ ఆన్లైన్ సేఫ్టీ సెల్ ఫోన్ నుండి వచ్చే ప్రమాధాల గురించి వివరించారు. మెంటల్ హెల్త్ ప్రోగ్రాం సోషల్ వర్కర్ భాగ్యలక్ష్మి మాట్లా డుతూ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం గురించి విద్యార్థులు కు మెడిటేషన్ కౌన్సిలింగ్, మెడిసిన్,యోగ, పరీక్ష సమయంలో పాటిచాలని విద్యార్థులుకి వివరించారు మానసిక సమస్యలు ఉంటే14416 టోల్ ఫ్రీకి కాల్ చేసి కౌన్సిలింగ్ సేవ లగురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయలు, మహి ళా సాధికారత టీం నాగమణి, కవిత, ఎస్ఎఫ్ఎల్ రమేష్, మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ సోషల్ వర్కర్ భాగ్య లక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# నూతనంగా విధుల్లో బాధ్యతలు స్వీకరించినఉపాధ్యాయులకు

◆ పిఆర్‌టియుటిఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**శ్రీరంగాపూర్,అక్టోబర్16(జనంసాక్షి):**డీఎస్సీ 2024లో ఎంపికై శ్రీరంగాపూర్ మండలంలో నూతనంగాచేరినఉపాధ్యాయులు ఎన్. నరేష్ ,అభినేత్రి గారిని పిఆర్‌టియుటిఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ నాయిని విష్ణువర్ధన్ నాయుడు గారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. పీఆర్టియు టీఎస్ సంఘంలో సభ్యత్వం తీసుకున్న నూతన ఉపాధ్యాయులు మండలంలో చేరిన నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరిన తొలిరోజే పీఆర్టియు టీఎస్ సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. సాఫీగా విధుల్లో చేరడానికి సహకరించి, ఘనంగా స్వాగతం కార్యక్రమం నిర్వహించిన పీఆర్టియు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సర్వీసు మొత్తం పీఆర్టీయు సంఘంలో కొనసాగిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి టి. హనుమంతు, కాం ప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివ శంకర్ యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి , జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి గారు, మండల అసోసియేట్ అధ్యక్షులు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు బి.నరేష్, కార్యద ర్శి ప్రదీప్ , దామోదర్ , రవీందర్ రెడ్డి, మోహన్ రాజు, చంద్రశేఖర్, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# తుల్జాభవాని మాత దర్శనం మోక్షదాయకం

◆ నాలుగు రోజులుగా భక్తుల పాదయాత్ర



**న్యాల్ కల్, (జనంసాక్షి) :** దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన శ్రీ తుల్జా భవాని మాతను దర్శించుకునేందుకు భక్తుల పాదయాత్ర నాలుగవ రోజు కొనసాగుతుంది. మహారాష్ట్ర, షోలా పూర్ లోని దేవిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు మండలం కేంద్రమైన న్యాల్ కల్, మండలంలోని మల్గి,హద్దునూర్, మిర్జాపూర్ (ఎన్), రేజింతల్, రత్నాపూర్, మరియంపూర్, వడ్డీ, రామ్ తీర్థం, మామిడిగి, తదితర గ్రామాలకు చెందిన భక్తులు ఈనెల 13న పాదయాత్రగా బయలు దేరారు. మూడు రోజుల పాటుగా దాదాపు 153 కిలో మీటర్ల మేర పాదయాత్ర కొనసాగించారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి తుల్జా భవాని మాత క్షేత్రం వరకు దాదాపు 200 / 220 కిలో మీటర్ల మేర పాదయాత్రగా వెళ్లి తుల్జా భవాని మాత దర్శించుకుని మొక్కులు తీసుకోనున్నారు. మల్గి గ్రామంలో 40, న్యాల్ కల్ లో 130, హద్దునూర్ లో 65 గురు భక్తులు పాదయాత్రగా బయలుదేరారు. ఈ నెల 16న రాత్రి తుల్జా భవాని మాత సన్నిధి వద్దకు చేరుకొని మరుసటి రోజు గురువారం పౌర్ణమి పర్వదినం రోజున దర్శించుకున్నారు. పాదయాత్రగా వెళ్లిన వారిలో భక్తులు జడ్గొండ మారుతి, శివానంద శ్రీపతి, సిద్ధారెడ్డి, బాబన్న, నాగేష్, చంద్రకళ, శ్రీకాంత్, రాజు, శివ, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులకు అవగాహన

◆ కోహెడ ఎస్సై అభిలాష్



**కోహెడ,అక్టోబర్ 16:(జనంసాక్షి):** మండలంలోని నాగ సముద్రాల గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల నందు కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ డ్రగ్స్ నివారణ గురించి అలాగే డ్రగ్స్ , గాంజా వాడడం వల్ల జరుగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని సూచనలు ఇచ్చారు. బాగా చదుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలలో ఉండాలని అన్నారు. చదువులోని రాణించి తల్లి తండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇటిక్యాలపాడులో ఆటపాటల ద్వారా అవగాహన



**మానవపాడు, (జనంసాక్షి):**జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని. ఉండవెల్లి మండల పరిధిలోని ఇటిక్యాలపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం. డిపిఆర్ఓ సారథ్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు ఇటిక్యాలపాడు గ్రామ ప్రజలకు చక్కటి ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు ప్రస్తుత సీజన్ వ్యాధులు మలేరియా, టైఫా యిడ్, డెంగు తదితర రోగాల బారిన పడకుండగా పాటలు రూపంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా అక్షరాస్యత మూఢనమ్మకాల నిర్మూలన బాల్య వివాహాలు,రోడ్డు ప్రమాద నివారణలు,హెల్మెట్ రక్షణ,సైబర్ నేరాలు తదితర అంశాలపై జిల్లా సాంస్కృత సారథి కళాకారులు పాట రూపంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు కేశవులు,భూపతి నాయుడు,కృష్ణ,కవిత, తది తరులు పాల్గొన్నారు.